క్లుప్తంగా

'పది' విద్యార్థులకు డీఈవో అభినందన



అభినందిస్తున్న డీఈవో రమేశ్‌కుమార్

కోనరావుపేట: మండలంలోని నిజామాబాద్ ఉన్నత పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థులను డీఈవో రమేశ్‌కుమార్ గురువారం అభినందించారు. అత్యధిక జీపీఏ సాధించినవారికి తన కార్యాలయంలో పుష్పగుచ్ఛాలు అందించారు. ప్రధానోపాధ్యాయుడు షాబొద్దీన్, ఉపాధ్యాయులున్నారు.

ట్రైబల్ డిగ్రీ కళాశాలలో యోగా శిక్షణ పూర్తి



యోగాసనాలు వేస్తున్న విద్యార్థినులు

సిరిసిల్లటౌన్: తంగళ్లపల్లి తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు యోగా శిక్షణ ధ్రువపత్రాలను గురువారం అందజేశారు. ప్రిన్సిపాల్ రజని మాట్లాడుతూ.. యోగా గురూజీ ఉప్పల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు 40 రోజులుగా శిక్షణనిచ్చినట్లు తెలిపారు. యోగా సంపూర్ణ ఆరోగ్యం, మానసిక, శారీరక దృఢత్వానికి దోహదం చేస్తుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ సుధాసింధు తదితరులు పాల్గొన్నారు.

విలువిద్య శిక్షణ శిబిరం ప్రారంభం

కోనరావుపేట: మండలంలోని నాగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచిత విలువిద్య శిక్షణ శిబిరాన్ని ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్య గురువారం ప్రారంభించారు. నెల రోజులపాటు నిర్వహించే ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దుంపెట నాగరాజు, అప్పాల భూషణం తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట సర్వసభ్య సమావేశం వాయిదా



మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటరమణారెడ్డి

తంగళ్లపల్లి: ఇల్లంతకుంట మండలం ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో గురువారం ఎంపీపీ ఊట్కూరు వెంకటరమణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. మండల అభివృద్ధి, సమస్యలపై చర్చించాలని నిర్ణయించగా, సభ్యులు రాకపోవడంతో కోరం లేక వాయిదా వేసినట్లు ఎంపీపీ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, స్పెషల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న ఎస్సై ఆంజనేయులు

కోనరావుపేట: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఆంజనేయులు అన్నారు. కోనరావుపేట మండలంలోని ధర్మారంలో సైబర్ క్రైం, డయల్ 100పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అపరిచిత వ్యక్తులు బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి, ఓటీపీ, పాస్‌వర్డ్ అడిగితే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 100కు కాల్ చేసి, సహాయం పొందాలని సూచించారు. ఎంపీ ఎన్నికల్లో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ.. ఉత్తమ బోధన



సత్యసాయి సంస్థ పాలిసెట్ శిక్షణకు హాజరైన విద్యార్థులు



పోపా ఆధ్వర్యంలో తరగతులు..

- సేవా సంస్థల తోడ్పాటు
- నిరుపేద విద్యార్థులకు బాసట
- రెండేళ్లుగా వేసవిలో పాలిసెట్ శిక్షణకు స్పందన

సిరిసిల్ల కల్చరల్: చదువుకొని, సమాజంలో స్థానం సంపాదించుకోవడం మాత్రమే కాదు.. తమకో స్థాయిని, హోదాను కల్పించిన సమాజానికి తిరిగి ఇవ్వాలన్న ఆలోచనతో పలు స్వచ్ఛంద సంస్థలు సామాజిక సేవతో ముందుకెళ్తున్నాయి. ఏటా వేసవి సెలవుల్లో తమకు దొరికిన తీరిక సమయాన్ని సద్వినియోగం చేసుకోవడంతోపాటు సమాజంలో పేద కుటుంబాల విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పం ఆయా సంస్థల సేవల విస్తృతికి అవకాశాలను కల్పిస్తోంది. పదోతరగతి తర్వాత పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశానికి అర్హత పరీక్ష అయిన పాలిసెట్‌కు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఉత్తమ ర్యాంకులు సాధిస్తే తప్ప మంచి కళాశాలల్లో సీట్లు దొరకడం కష్టం. ఇంజినీరింగ్ చదువుకోవాలనే పేద కుటుంబాల విద్యార్థులకు పాలిసెట్ అందుబాటులో ఉంది. ఇందులో మంచి ర్యాంకు సాధించేందుకు అవసరమైన శిక్షణ తీసుకోవడం ఆర్థికంగా భారంగా మారింది. దీంతో శిక్షణార్థుల సౌకర్యార్థం జిల్లాలో శ్రీసత్యసాయి సేవా సంస్థ, పద్మశాలీ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్(పోపా) వంటి సంస్థలు ముందుకొచ్చాయి. ఉచితంగా శిక్షణ ఇస్తున్నాయి. పాలిసెట్‌కు దరఖాస్తు చేసుకున్న సుమారు 200 మంది విద్యార్థులు దీన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.

పోపా ఆధ్వర్యంలో..

పద్మశాలీ సామాజికవర్గంలో ఉపాధ్యాయులుగా, వివిధ వృత్తిరంగ నిపుణులుగా స్థిరపడిన వారు కలిసి ఒకే వేదికగా రూపొందిందే పోపా. 30 ఏళ్లుగా సామాజిక సేవలతో ఆదర్శంగా నిలుస్తోంది. ఈ సంస్థలో 500 మంది సభ్యులు ఉన్నారు. ఈ వేసవిలో 20 రోజులుగా ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. సుమారు 25 మంది నిపుణులు, నలుగురు ఇన్‌చార్జీలు, మరో నలుగురు పర్యవేక్షకులతో ఈ శిక్షణ కార్యక్రమం కొనసాగుతుంది. శివనగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ తరగతులకు సుమారు 75 మంది విద్యార్థులు హాజరవుతున్నారు.

శ్రీ సత్యసాయి సేవా సంస్థ..

సత్యసాయి సేవా సంస్థ ఏటా పాలిసెట్‌తోపాటు డైట్ సెట్(డీఈఈ) పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇస్తుంది. దశాబ్దాలుగా సాగుతున్న ఈ సేవా యాగానికి కోవిడ్ సంక్షోభంలో రెండేళ్లు అంతరాయం కలిగినా తిరిగి యథావిధిగా తన కార్యకలాపాలు సాగిస్తోంది. వాసవీనగర్‌లో మహతి మహిళా డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న సత్యసాయి సేవా మందిరంలోనే నిత్యం సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్నారు.

పేద విద్యార్థులకు వరం



పోటీ పరీక్షల కోసం ఉచితంగా శిక్షణ ఇవ్వాలన్న పోపా సంకల్పం కార్మిక ప్రాంతం సిరిసిల్లలోని నిరుపేద విద్యార్థులకు వరం. ఎంతోమందికి భవిష్యత్తును ఇవ్వాలన్న ఆశయంతో ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. ఈ సేవలను ఇలాగే విస్తృతం చేసేలా పోపా తన కార్యాచరణను రూపొందించుకుంది. – గాజుల ప్రతాప్, రిటైర్డ్ ప్రిన్సిపాల్, ఫిజిక్స్ లెక్చరర్

పదేళ్లుగా శిబిరాలు



డైట్‌సెట్(డీఈఈ) వంటి పోటీ పరీక్షలకు ఏటా వేసవిలో పదేళ్లుగా ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాం. శిక్షణ పొందిన వారిలో చాలా మంది ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడ్డారు. ఇదే స్ఫూర్తితో రెండేళ్లుగా పాలిసెట్‌కు ఉచిత శిక్షణ శిబిరం కొనసాగిస్తున్నాం. ఏటా మంచి ఫలితాలు సాధిస్తున్నాం. చాలా సంతోషంగా ఉంది.

– గోశికొండ బాలరాజు, శిబిరం ఇన్‌చార్జి, శ్రీ సత్యసాయి సంస్థ ప్రతినిధి

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి



రాజన్నపేటలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

ఎల్లారెడ్డిపేట: కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి రాజిరెడ్డి, జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి, మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట, అల్మాస్‌పూర్ గ్రామాల్లో గురువారం ఎంపీ బండి సంజయ్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు గుణపాఠం చెప్పాలని కోరారు. నాయకులు మినహాజ్‌ఖాన్, సత్యంరెడ్డి, లక్ష్మారెడ్డి, కిరణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి ఓటు వేయాలి

కోనరావుపేట: మండలంలోని కనగర్తిలో బీజేపీ నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి, ఓటు అభ్యర్థించారు. ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధిని చూసి, ఎంపీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు, నాయకులు పోగుల లచ్చిరెడ్డి, బెంద్రం శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల స్వామి, రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జిన్న అనిల్ తదితరులున్నారు.

మల్కపేటలో చాయ్ పే చర్చ

కోనరావుపేట మండలంలోని ధర్మారం, నిజామాబాద్, మల్కపేట గ్రామాల్లో శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో గురువారం చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు మిర్యాల్‌కార్ బాలాజీ, బైరగోని సురేశ్‌గౌడ్, తిరుపతి, నోముల బాస్కర్, ఎక్కల్‌దేవి జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలి



సిరిసిల్లలో చపాతీలు చేస్తున్న చైర్‌పర్సన్ కళ, ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్ సతీమణి మాధవి

సిరిసిల్లటౌన్: బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని ఆయన సతీమణి మాధవి, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ కోరారు. గురువారం సిరిసిల్ల బీవైనగర్‌లో గోల్డెన్ టెంపుల్ మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చపాతీలు చేస్తూ.. ఓట్లడిగారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

వేములవాడ: వేములవాడలో బీఆర్‌ఎస్ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కౌన్సిలర్లు, నాయకులున్నారు.

వేములవాడ అర్బన్: మారుపాక గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి, కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బూర బాబు, గోనెల సత్తయ్య, తుమ్మల రవి తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేసే నాయకుడు, బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు కోరారు. గంభీరావుపేట మండల కేంద్రంతోపాటు కోళ్లమద్ది, నర్మాల తదితర గ్రామాల్లో గురువారం జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ వంగ కరుణ, నాయకులు వెంకటస్వామిగౌడ్, వెంకటి యాదవ్, కామిరిశెట్టి లక్ష్మణ్, సురేందర్‌రెడ్డి, కేశవరావు, హన్మంతరెడ్డి, గంధ్యాడపు రాజు, కమలాకర్‌రెడ్డి తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట: బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య కోరారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని అక్కపల్లి, ఎల్లారెడ్డిపేట, వెంకటాపూర్ గ్రామాల్లో గురువారం ఇంటింటికీ వెళ్లి, ఓటు అభ్యర్థించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులు, కార్మికులు, ఇతర రంగాల్లో ఉన్న నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు చీటి లక్ష్మణ్‌రావు, మండల అధ్యక్షుడు కృష్ణహరి, సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలంలో బీఆర్‌ఎస్ నాయకులు గురువారం ప్రచారం నిర్వహించారు. గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. చాంద్ పాషా, దేవరాజు, మాజీ సర్పంచ్ భారతి, కాశీరాం, వినోద్ తదితరులున్నారు.

కోనరావుపేట: గత పదేళ్లలో బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఆ పార్టీ నాయకుడు చల్మెడ లక్ష్మీనర్సింహారావు కోరారు. కోనరావుపేట మండల కేంద్రంతోపాటు నిమ్మపల్లిలో గురువారం ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని విన్నవించారు. జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, ఎంపీపీ చంద్రయ్య, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, నాయకులు గూడూరి ప్రవీణ్, మల్యాల దేవయ్య, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



ఎల్లారెడ్డిపేట: ప్రచారం చేస్తున్న రవీందర్‌రావు, ఆగయ్య, నాయకులు

ముస్తాబాద్: బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు గురువారం ముస్తాబాద్ పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి, బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. రైతులకు రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ ఇప్పటివరకు చేయలేదన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు సర్వర్, నర్సయ్య, సంతోష్‌రావు, రమేశ్‌రెడ్డి తదితరులున్నారు.

చందుర్తి: కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య కోరారు. చందుర్తి మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ హయాంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మండల కో–ఆప్షన్ సభ్యుడు బత్తుల కమలాకర్, నాయకులున్నారు.

రుద్రంగి: తెలంగాణ తెచ్చిన బీఆర్‌ఎస్ పార్టీని ఆదరించి, ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని రుద్రంగి ఎంపీపీ గంగం స్వరూపారాణి కోరారు. గురువారం ఆమె రుద్రంగి మండల కేంద్రంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలంలోని దేశాయిపల్లి, కొత్తపేట, మర్లపేట గ్రామాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉపాధిహామీ కూలీలను కలిసి, ఓటు అభ్యర్థించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, సీనియర్ నాయకుడు చెన్నాడి అమిత్‌కుమార్, మాజీ ఎంపీపీలు సత్తినేని భాగ్యలత, మాధవ్, నాయకులు కొనుకటి లచ్చిరెడ్డి, ల్యాద రమేశ్, శ్రీహరి, కట్ట గోవర్దన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



వేములవాడలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వేములవాడ: పట్టణంలోని 11వ వార్డులో కాంగ్రెస్ నాయకులు గురువారం గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న గ్యారంటీ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కనికరపు రాకేశ్, తోట లహరి, కూర దేవయ్య, శ్రీశైలం, తోట రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని గెలిపించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం ఎల్లారెడ్డిపేట మండలంలోని బండలింగంపల్లి, నారాయణపూర్, రాచర్లగొల్లపల్లి, రాచర్లబొప్పాపూర్, దుమాల, ఎల్లారెడ్డిపేట గ్రామాల్లో ప్రచారం చేశారు. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే ఐదింటిని అమలు చేశామన్నారు. రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకువస్తున్నట్లు తెలిపారు. నాయకులు మహేందర్, లింగంగౌడ్, రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, కార్తీక్‌గౌడ్, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలంలో కాంగ్రెస్ నాయకులు గురువారం ప్రచారం నిర్వహించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం అవినీతిమయమైందని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును గెలిపించాలని కోరారు. చంద్రమౌళి, లక్ష్మణ్, రాజు రాజేశం, నర్సింగం, ప్రశాంత్, నాగరాజు తదితరులున్నారు.

బోయినపల్లి: మండలంలోని కోరెం గ్రామంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి కోరారు. గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి, ఓటు అభ్యర్థించారు. నాయకులు ముద్దం వెంకటేశ్, దండు రవి, రోమాల అజయ్, నేరెళ్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: కరీంనగర్ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం రుద్రంగి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేసి, ఓటు అభ్యర్థించారు. జెడ్పీటీసీ సభ్యుడు గట్ల మీనయ్య, పార్టీ మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్, గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శులు చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె లింగం, నాయకులు ఎర్రం గంగనర్సయ్య, గండి నారాయణ, పల్లి గంగాధర్, గుగ్గిల్ల వెంకటేశ్, దర్న మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



కోరెంలో ప్రచారం చేస్తున్న నాయకులు

ప్రధాని మోదీ సభకు తరలిరండి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి

ముస్తాబాద్: ఈ నెల 8న వేములవాడలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ప్రధాని నరేంద్ర మోదీ వస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు. గురువారం ముస్తాబాద్‌లో నిర్వహించిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, మండలశాఖ అధ్యక్షుడు మెరుగు అంజాగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి సంతోష్‌రెడ్డి, నాయకులు సంజీవ్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడలో బీజేపీ మండల అధ్యక్షుడు చింతపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ఆ పార్టీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి జయశ్రీ మాట్లాడుతూ.. ఈ నెల 8న ప్రధాని నరేంద్రమోదీ సభకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి, విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేశ్, జింక అనిల్, బుర్ర శేఖర్, చింతపల్లి మోహన్‌రావు తదితరులున్నారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వర్‌రెడ్డి

రుద్రంగి: ఈ నెల 8న వేములవాడలో నిర్వహించే ప్రధాని మోదీ సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేశ్ పిలుపునిచ్చారు. గురువారం రుద్రంగి మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు అల్లూరి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి, కరపత్రాలు పంపిణీ చేశారు. మూడోసారి ప్రధానిగా మోదీని, కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. అసత్య ప్రచారం చేస్తున్న కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలకు ఓటుతో వారికి బుద్ధి చెప్పాలన్నారు. నాయకులు రవీందర్, నితిన్, గంగాధర్, మధు, బాలకృష్ణారెడ్డి, దశరథం, శ్రీకర్, నరేశ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సీఎం సభ విజయవంతం చేయాలి



సమావేశమైన కాంగ్రెస్ నాయకులు

రుద్రంగి: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుకు మద్దతుగా శుక్రవారం వేములవాడలో నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని పార్టీ రుద్రంగి మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో డీసీసీ కార్యదర్శులు చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె లింగం, నాయకులు ఎర్రం గంగ నర్సయ్య, గండి నారాయణ తదితరులు పాల్గొన్నారు.





భానుడి భగ భగ

భానుడు భగభగ మండుతున్నాడు. ఉదయం 9 గంటల నుంచే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో బయటకు వచ్చేందుకు జనం జంకుతున్నారు. జిల్లాలో గురువారం 45.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఎండ తీవ్రతతో మధ్యాహ్నం వేళ జనం బయటకు రాలేదు. ఫలితంగా రోడ్లు నిర్మానుష్యంగా మారాయి.

– సాక్షి ఫొటోగ్రాఫర్, రాజన్నసిరిసిల్ల

వేసవి శిబిరాన్ని వినియోగించుకోవాలి



శిక్షణకు హాజరైన విద్యార్థులు

ఎల్లారెడ్డిపేట: రాచర్లబొప్పాపూర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని పీఈటీ పంతం ప్రభాకర్ కోరారు. స్కూల్లో శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. జూన్ 2 వరకు ఉచితంగా వాలీబాల్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని ఆసక్తి కలిగిన క్రీడాకారులు పేరు నమోదు చేసుకొని, ప్రతీరోజు ఉదయం 6 గంటల నుంచి 8.30 గంటల వరకు, సాయంత్రం 4.30 గంటల నుంచి 6.30 గంటల వరకు శిబిరానికి హాజరు కావాలన్నారు. మొదటి రోజు 50 మంది హాజరయ్యారని పేర్కొన్నారు.